ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 19.08.2025 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు ఈ రోజు కూడా కొనసాగుతున్నాయి. వాగులు వంకలు, రిజర్వాయర్లు పొంగిపొర్లుతున్నాయి. పలు చోట్ల రహదారులపై వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది.
2. రాష్ట్ర రైతాంగానికి అవసరమైన యూరియా సరఫరా పై కేంద్రం స్పందించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆక్షేపించారు.
3. హైదరాబాద్ లో గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఇంఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు.
4. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో పలు కార్యక్రమాలు జరుగుతున్నాయి.

------------------------

**Weather :**

రాష్ట్రంలో కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలు ఈరోజు కూడా కొనసాగుతున్నాయి. పలు భారీ నీటి పారుదల ప్రాజెక్టులు పూర్తి స్థాయి నీటిమట్టాన్ని చేరుకున్నాయి. పలు జిల్లాల్లో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. పలు చోట్ల రహదారులపై వర్షపు నీరు పారుతుండటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలు జిల్లాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. జిల్లాల ఉన్నతాధికారులు సహాయ కార్యక్రమాలను ముమ్మరం చేశారు.

ఈరోజు కూడా పెద్దపల్లి, జగిత్యాల, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో ఉదయం నుంచి ఒక మోస్తరు వర్షం కురుస్తోంది. పెద్దపల్లి జిల్లా ధర్మారం వద్ద అత్యధికంగా 4.8 సెంటీమీటర్ల వర్షపాతం ఇప్పటికే నమోదయ్యింది.

ఇలా ఉండగా హైదరాబాద్ వాతావరణ కేంద్రం మూడు జిల్లాలు ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. అలాగే, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, మెదక్, కామారెడ్డి జిల్లాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని యెల్లో అలర్ట్ జారీ చేసింది.

**PTC'S, PDPL, JGL, BKGM,ADB,ASBD, MNCL, DESK**

**------------------------**

**Rains Districts**

గడిచిన 24 గంటల్లో ములుగు, ఆదిలాబాద్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో అతి భారీ వర్షపాతం నమోదు కాగా.. ములుగు, కుమ్రంభీం, ఆదిలాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షపాతం నమోదయ్యింది.

మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా వర్షాలు విస్తృతంగా కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.. మరిత సమాచారాన్ని మా ప్రతినిధి గోకులం రవికుమార్ యాదవ్ అందిస్తారు…

**(వాయిస్ కాస్ట్)**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామంలో వరదలో చిక్కుకున్న నలుగురిని ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సురక్షిత ప్రాంతానికి తరలించాయి. పశువుల కాపరితో పాటు… చేపల వేటకు వెళ్ళిన ముగ్గురు మత్స్య కారులను వరద ప్రవాహం నుంచి ఎన్డీఆర్ఎఫ్ దళాలు ఒడ్డుకు చేర్చాయి. వనపర్తి జిల్లాలో వర్షాల నేపథ్యంలో పరిస్థితిపై మా విలేకరి మరిన్ని వివరాలు అందిస్తున్నారు.

**(వాయిస్ కాస్ట్)**

మంచిర్యాల జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు తోడు ఎగువ ప్రాంతం లో కురుస్తున్న వర్షాలకు… శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు కు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు

సామర్థ్యం 20 TMC లు పైగా ఉండగా.. ప్రస్తుతం ప్రాజెక్టులో దాదాపు 18 TMC ల నీరు చేరింది. 3లక్షలకు పైగా క్యూసెక్కుల నీరు ఎగువ నుంచి వచ్చి చేరుతుండగా, అధికారులు 35 గేట్లను ఎత్తి లక్షా 87వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.

ఇలా ఉండగా ఆదిలాబాద్ జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఈ రోజు సెలవు ప్రకటించారు. జిల్లాలో కురుస్తున్న అత్యంత భారీ వర్షాల నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

ఆసిఫాబాద్ జిల్లాలో ప్రాణహిత, పెనుగంగ నదులు భారీ నీటి ప్రవాహంతో పరవళ్లు తొక్కుతున్నాయి. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో కుమ్రం భీం అడ ప్రాజెక్టు, వట్టి వాగు ప్రాజెక్టు గేట్లను కొంతమేరకు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. కొమరం భీమ్ ప్రాజెక్టు నుంచి గత రాత్రి 52వేల క్యూసెక్కులకు పైగా నీటిని దిగువకు వదిలినట్లు అధికారులు చెప్పారు. ఈ ఉదయానికి వరద ఉధ్రుతి తగ్గినట్లు అధికారులు ప్రకటించారు. పెనుగంగ వరద ఉధ్రుతి కొనసాగడంతో సిర్పూర్ మండలంలో ప్రధాన రహదారిపై వరద నీరు ప్రవహిస్తోంది. ప్రాణహిత నది కౌటాల మండలంలోని తుమ్మిడి హట్టి వద్ద పుష్కర ఘాట్ పైనుండి ప్రవహిస్తోంది.

కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో సహాయక చర్యలు విస్తృతంగా జరుగుతున్నాయి. మంజీరా నదిలో చిక్కుకున్న ముగ్గురు గొర్రెల కాపరులు, ఒక రైతును స్థానికులు సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.

**(PTCs – MBNR, MLG, MNCL, ASF, KMR,PDPL,JGL)**

-----------------------

**ADD Districts :**

మరోవైపు.. రాజన్న సిరిసిల్ల జిల్లాలో కూడవెల్లి వాగు, పాల్వంచ వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో ఎగువ మానేరు ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 36.5 అడుగులకు చేరుకుంది. సుమారు 6.5 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు పారుతోంది. మరోవైపు కిన్నెరసాని, తాలిపేరు జలాశయాలకు భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. కిన్నెరసాని ప్రాజెక్టు దాదాపు

పూర్తిస్థాయికి చేరడంతో రెండు గేట్లు ఎత్తి 8వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. తాలిపేరు ప్రాజెక్టు 10 గేట్లు ఎత్తి 23వేల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేశారు. మణుగూరు పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు రామానుజపురం- పగిడేరు రహదారిపై వరద నీరు చేరడంతో పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేశారు.

**(PTCs SRCL, BDD KGM)**

-------------------------

**SAGAR, Srisailam GATES :**

నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్ల ద్వారా 3లక్షల 50వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువన ఉన్న శ్రీశైలం నుంచి 3లక్షల 71వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతోంది. ప్రధాన విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తితో పాటు కుడి, ఎడమ కాలువల ద్వారా మరో 40వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

అటు.. జూరాల సుంకేసుల జలాశయాల ద్వారా శ్రీశైలం ప్రాజెక్టుకు మూడున్నర లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా ప్రాజెక్టు 10గేట్లు తెరవడంతో పాటు కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 3లక్షల 75వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

**(PTC NLG)**

--------------------------

**సీఎం**

రాష్ట్ర రైతాంగ అవసరాల మేరకు యూరియా సరఫరా చేయాలని పదేపదే కోరిన కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఆ మేరకు ఒక సందేశంలో ప్రస్తావించారు. రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులు రాష్ట్ర రైతుల తరపున పార్లమెంట్ వద్ద జరిపిన ఆందోళనను ఆయన ప్రస్తావించారు. ఇందుకు మద్దతు పలికిన పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీకి ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర రైతాంగానికి అండగా నిలవాల్సిన కేంద్ర మంత్రులు, రైతుల

ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు కలిసి రావాలని కోరారు. బీఆర్ఎస్ ఎంపీలు ఈ అంశంపై కలిసి రాలేదని ఆక్షేపించారు.

**MSL**

--------------------------

**ప్రాజెక్టులు:**

కేంద్రం వద్ద అనుమతులు పెండింగ్ లో ఉన్న తెలంగాణ రాష్ట్ర అంశాలపై కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యులకు కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పెండింగ్ లో ఉన్న అంశాలపై చేపట్టాల్సిన కార్యచరణ పై డిల్లీలోని తెలంగాణ భవన్ లో ఈ సందర్భంగా వివరించారు. ముఖ్యంగా మెట్రో రైలు రెండో దశ, రీజనల్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారులు, యూరియా కొరత, జహీరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్, నీతి పారుదల ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు, బీసీ రిజర్వేషన్ బిల్లు, బనక చర్ల ప్రాజెక్టు అంశాలపై పార్లమెంటు సభ్యులకు వివరించారు.

**MSL**

----------------------------

**BJP BANDH :**

నిన్న హైదరాబాద్ రామంతాపూర్లో విద్యుదాఘాతంతో చనిపోయిన ఆరుగురి కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ.. బీజేపీ ఈరోజు బంద్ నిర్వహిస్తోంది. ఈ బంద్ కారణంగా రామంతాపూర్ ప్రాంతంలో వాణిజ్య సంస్థలు, పాఠశాలలు, కళాశాలలు మూతపడ్డాయి.

**(SDP)**

----------------------------

**గణేష్ ఉత్సవాలు:**

ఈ ఏడాది గణేశ్ ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాల్లో అవసరమైన ఏర్పాట్లను అన్నీ విభాగాలు సమన్వయంతో చేయాలని నగర ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ లోని **Dr MCRHRD** సంస్థలో ఈ ఉదయం

ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో మంత్రి ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గణేశ్ ఉత్సవాలు, నిమజ్జనోత్సవాలలో పాల్గొనే ప్రజలకు అవసరమైన త్రాగు నీరు లాంటి సదుపాయాలను కల్పించాలని, పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలనీ ఆదేశించారు.

**MSL**

----------------------

**ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవం**

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యక్రమాలు జరుగుతున్నాయి. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

**(Soundbyte – పొంగులేటి శ్రీనివాసరెడ్డి)**

**MSL**

-----------------------------